తాగుబోతులపై రుణాలు తెచ్చిన వైఎస్ జగన్

విశాలాంధ్ర - పాయకరావుపేట: తాగుబోతులపై రుణాలు తెచ్చిన ఘనుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి వంగలపూడి అనిత విమర్శించారు. పట్టణంలోని రెల్లి కాలనీలో అనితమ్మ పల్లె పలకరింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అనిత మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో దళితుల కోసం అమలు చేసిన 27 పథకాలు, జగన్ రద్దు చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో దళితులపై దాడులు, అత్యాచారాలు, హత్యలు జరిగాయని విమర్శించారు. మాస్కులు లేవన్నందుకు వైద్యుడుని పిచ్చోడ్ని చేశారని తెలిపారు. ఇసుక మాఫియా అడ్డుకున్నందుకు గుండు కొట్టించారని, దళిత డ్రైవర్‌ని హత్య చేసి డోర్ డెలివరీ చేశారని ఆరోపించారు. దళిత మహిళకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నిస్తే దళితురాలైన తనపై ఎట్రాసిటీ కేసు పెట్టారని తెలిపారు. ఓటిఎస్ పేరుతో సొంత ఇళ్ల వారికే రూ.10వేలు తీసుకొని రిజిస్ట్రేషన్లు చేశారన్నారు. దళితుల కోసం ఒక్క పథకం లేదన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో దళితుల కోసం ప్రత్యేక పథకాలు అమలు చేశారని తెలిపారు. రేషన్ కార్డు ఉంటే పథకాలు అమలు చేయాల్సి వస్తుందని కొత్త రేషన్‌కార్డులు ఇవ్వడం మానేశారని విమర్శించారు. చక్కర కర్మాగారాలను మూయించారని ఆరోపించారు. తనను కష్టపడి గెలిపిస్తే ప్రజలకు సేవ చేసుకుంటానని అనిత తెలిపారు. స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు లేవన్నారు. తాను ఎమ్మెల్యే అయితే 6నెలలకు ఒకసారి జాబ్‌మేళా పెట్టిస్తానని అనిత తెలిపారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, గొర్రెల రాజబాబు, మజ్జూరి నారాయణరావు, యాళ్ళ వరహాలబాబు, బొంది కాశీవిశ్వనాద్, దేవవరపు వెంకట్రావు, మల్లపురెడ్డి రమాకుమారి, పల్లా విలియంకేరి, జూరెడ్డి ప్రసాద్, కశింకోట సత్తిబాబు, గంపల చినరాజు, వేములపూడి అప్పారావు, భజంత్రీల శివ, ఏడిద సురేష్, రాజాన ఆది, ఎం.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏయూతో ఆస్కా సంస్థ ఎంఓయూ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్ర విశ్వవిద్యాలయంతో ప్రముఖ సంస్థ ఆప్ సబ్ కి ఆవాజ్ (ఆస్కా) సంస్థ అవగాహన ఒప్పందం చేసుకుంది. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డి సమక్షంలో ఒప్పంద పత్రాలపై ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఆస్కా అధ్యక్షుడు శివ్ వడ్లమూడిలు సంతకాలు చేశారు. కార్యక్రమంలో ఏయూ ఓఎస్ ఆచార్య వి. కృష్ణమోహన్, ఆస్కా సంస్థ సహ వ్యవస్థాపకుడు, జనరల్ సెక్రటరీ బి.కిరణ్ కుమార్, ఆచార్య ఇ.ఎన్ ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు. అవగాహన ఒప్పందంలో భాగంగా యువతను భాగస్వామ్యం చేస్తూ వారికి ఉపయుక్తంగా నిలిచే కార్యక్రమాలను ఏయూ సహకారంతో ఆస్కా సంస్థ నిర్వహిస్తుంది. స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు నిర్వహణ, రక్తహీనతపై అవగాహన కల్పించడం, హెచ్ఐవి, ఎయిడ్స్ వంటి వ్యాధుల పట్ల అవహాహన, ప్రత్యేకంగా దివ్యాంగ యువతకు అవసరమైన సహాయాన్ని అందించే దిశగా పనిచేస్తుంది.

వీరాంజనేయ స్వామివారి తీర్థం పోస్టర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల మండలం ఎం.కోటపాడు, ఎంకె.వల్లాపురం గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామివారి తీర్థ మహోత్సవ వేడుకలు ఈ నెల 5న నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వారు వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం ఈ మహోత్సవ గోడపత్రికలను ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు తారువ గ్రామంలో ఆవిష్కరించారు. అత్యంత వైభవంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర ఎడ్ల బండ్ల పరుగు ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణ నిలవనుందని, అదేవిధంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిటీ వారు తెలిపారు. యధావిధిగా మహోత్సవానికి విచ్చేసే భక్తులకు కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శానాపతి కొండలరావు, ఎం.కోటపాడు సర్పంచ్ గంగాధరరావు, ఎం.కె వల్లాపురం సర్పంచ్ కరణం రాము, అంబేద్కర్ కమిటీ ఆర్గనైజర్ కె.పి నాగేశ్వరరావు తదితరులు పాల్గన్నారు.

విధుల్లో చేరిన పారిశుద్ధ్య కార్మికులు

విశాలాంధ్ర - చోడవరం: ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగా చోడవరం మేజర్ పంచాయతీలో పారిశుధ్య కార్మికులకు బకాయి పడిన వేతనాలు విడతల వారీగా చెల్లించేందుకు అధికారులు, పాలక వర్గం సుముఖత చూపడంతో కార్మికులు నిరసన దీక్షలు విరమించి శుక్రవారం నుండి విధుల్లో చేరారు. సి.పి.ఐ. జిల్లా సమితి సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని చోడవరం పంచాయతీ కార్యాలయం వద్ద కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికులు మూడు రోజులుగా నిరసన దీక్షకు దిగారు. దిగి వచ్చిన అధికారులు, పాలక మండలి కార్మిక నేతలతో చర్చలు జరిపారు. బకాయిపడిన ఐదు నెలల జీతాల్లో రెండు నెలల జీతాలు శుక్రవారం చెల్లించడానికి, ఈ నెల 20వ తేదీ నాటికి రెండు నెలల జీతాలు చెల్లించడానికి పంచాయతీ అధికారులు పాలకవర్గం ఆమోదించడం తో దీక్షలు విరమించి, విధుల్లో చేరారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ. జిల్లా సమితి సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు, పంచాయతీ సర్పంచ్ బండి నూకాలమ్మ శీను, పంచాయతీ అధికారి చిన్నారావు, కాంట్రాక్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లకు వందనం

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు (జీఎన్నార్) ఆధ్వర్యంలో గురువారం నక్కవానిపాలెం వైసీపీ కార్యాలయంలో 'వాలంటీర్లకు వందనం' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఆడారి ఆనందకుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని వాలంటీర్లకు ప్రశంసా పత్రాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో కలిదండి బద్రీనాథ్, దాడి సత్యనారాయణ, గల్ల శ్రీను, బోగవెల్లి నాగభూషణం, వార్డు అధ్యక్షులు పరపల మహేష్, సచివాలయం కన్వీనర్లు కొట్నాన రవి, గుండపు అశోక్, పెంట్ల బాలకృష్ణ, మీసాల సత్యనారాయణ, శరగడం గంగరాజు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో మహిళలు క్రియాశీలంగా పనిచేయాలి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖపట్నం జిల్లాలోని నూతనంగా ఏర్పాటైన జిల్లా మహిళా విభాగం సభ్యులందరితో ఆత్మీయ సమావేశం విశాఖపట్నం పార్టీ కార్యాలయంలో జరిగినది. ఇందులో విశాఖపట్నం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షురాలు కృపా జ్యోతి అధ్యక్షతన ముఖ్య అతిథులుగా శాసనమండలి సభ్యురాలు, వైఎస్సార్సీపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీమతి వరుదు కళ్యాణి విశాఖపట్నం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కోలా గురువులు , స్టేట్ మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్లు, రాష్ట్ర మహిళా కమిటీ సభ్యులు, విశాఖపట్నం జిల్లా కొత్తగా ఎన్నుకోబడిన మహిళా కమిటీ సభ్యులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వరుదు కళ్యాణి మాట్లాడుతూ ఎన్నికలకు ఇంకా రెండు నెలల సమయం ఉంది కాబట్టి ఇప్పటివరకు కష్టపడింది ఒక ఎత్తు ఇక ముందు కష్టపడబోయేది ఒక ఎత్తు అని చెప్తూ రానున్న రోజుల్లో ఏవిధంగా పనిచేయాలి జగనన్న చేసిన మంచిని ప్రజల్లోకి ఏ విధంగా తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ రమణి కుమారి , మహిళా విభాగం జోనల్ ఇన్చార్జ్ పీలా వెంకటలక్ష్మి , జనరల్ సెక్రెటరీ దేవి విశాలాక్షి , రాష్ట్ర మహిళా సెక్రటరీ రాజేశ్వరి , శిరీష , రాష్ట్ర మహిళ జాయింట్ సెక్రెటరీ వినీల , జిల్లా జనరల్ సెక్రెటరీ చినతల్లి, రోజా రాణి , జిల్లా మహిళా విభాగం జనరల్ సెక్రటరీ భాను తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో అందరికీ ఆరోగ్యం

విశాలాంధ్ర - అచ్యుతాపురం: సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలపాలిట వరమని దుప్పితూరు సర్పంచ్ దేశంశెట్టి శంకరరావు అన్నారు. శుక్రవారం మండలంలో దుప్పుతూరు గ్రామంలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన గ్రామ పెద్దలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ వైద్యం అందుబాటులో ఉండి ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని సీఎం జగన్ మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి కె.శ్రావ్య, వైద్య నిపుణులు సిహెచ్‌ఓ వేణుగోపాల్, ఆరోగ్య సహాయకులు లండ అప్పలకొండ, ఉప సర్పంచ్ ఈశ్వరరావు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభం: జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేద ప్రజలందరికీ ఆరోగ్య భరోసా దక్కుతుందని పద్మనాభం ఎంపీపీ కే.రాంబాబు చెప్పారు. మండల ంలోని మద్ది గ్రామంలోని శుక్రవారం కళ్యాణ మండపంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్న మంచి ఉద్దేశంతో సీఎం జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ కార్డు పరిధి కూడా సుమారు 25 లక్షల వరకు పెంచినట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన వైద్య శిబిరంలో ప్రత్యేకమైన వైద్యుల సమక్షంలో రోగులకు పరీక్ష చేసి మందులు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో రేవిడి పీహెచ్‌సీ వైద్య అధికారి స్వప్న, వైసీపీ మండల యూత్ అధ్యక్షులు బి.సత్యనారాయణ, ఎంపీటీసీ మాజీ సభ్యులు బి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధికి కృషి: సర్పంచ్

విశాలాంధ్ర - అనంతగిరి: అనంతగిరి పంచాయతీలో ఉన్న 14 గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని స్థానిక సీపీఎం సర్పంచ్ సోమ్మెల రూతు అన్నారు. స్థానిక సచివాలయం వద్ద శుక్రవారం పంచాయతీ కార్యవర్గ సమావేశంలో ఆమె మాట్లాడారు. రెండున్నర సవత్సరంలలో పంచాయతీ గ్రామాల అభివృద్ధికి సుమారు రూ.20 లక్షలు వివిధ పనులకు ఖర్చు పెట్టడం జరిగిందని మరికొన్ని పనులను ప్రతిపాదనలు పంపామని నిధులు మంజరైన వెంటనే పనులను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ

కార్యక్రమంలో ఈవోపీఆర్డీ గోపాలకృష్ణ, డీడీఓ శ్రీనివాసరెడ్డి, శెట్టి బాలకృష్ణ, వార్డు సభ్యులు జె.సుబ్బారావు, సిఎస్. వెంకటరావు, నాగమణి, వెన్నెల శిరిష తదితరులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా.. డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - చింతపల్లి: ఆటో బోల్తా పడిన ఘటనలో డ్రైవర్ కాశి బాబు తీవ్రంగా గాయపడ్డాడు. ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం మండలంలోని లోతుగెడ్డ జంక్షన్ గ్రామం నుంచి కొమ్మంగి వెళుతున్న ఆటో అదుపుతప్పి బోల్తా పడడంతో డ్రైవర్ కాశిబాబుకు తీవ్ర గాయాలయ్యాయి. కొమ్మంగి వెళుతున్న ఆటో కొండ ప్రాంతమైన ఎగువకు ఎక్కలేక అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోడ్రైవర్ కాశిబాబు తీవ్రంగా గాయపడ్డాడు. సుమారు మూడు గంటల పాటు సంఘటన స్థలంలో ఉండిపోయాడు. అటువైపు వెళుతున్న మరో ఆటో డ్రైవర్ గమనించి ప్రమాదంలో గాయపడ్డ డ్రైవర్‌ను తన ఆటోలో ఎక్కించుకుని చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చాడు. గాయపడ్డ డ్రైవర్ కాశి బాబు కు వైద్యులు ప్రథమ చికిత్స అందించారు.

మద్య నిషేధం ఏది జగనన్నా

మహిళా సమాఖ్య నేత బేగం

విశాలాంధ్ర - విశాఖ: అధికారంలోకి రాగానే సంపూర్ణ మద్య నిషేధం అంటూ ప్రగల్భాలు పలికి అధికారం చేపట్టిన తరువాత మద్య నిషేధాన్ని గాలికొదిలేసి విచ్చలవిడిగా మద్యాన్ని ఏరులై పారిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి మహిళలు సిద్ధంగా ఉన్నారని ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎండీ బేగం అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం ఆరిలోవ శివాజీనగర్ - 2లో ఏపీ మహిళా సమాఖ్య విశాఖ జిల్లా సమితి ఆధ్వర్యంలో పలువురు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో అన్ని రాజకీయ పార్టీలు మద్యం నిషేధం అంశాన్ని మేనిఫెస్టోలో పొందుపర్చాలని డిమాండ్ చేశారు. మద్యం వల్ల మహిళల జీవితాలు ఛిద్రం అవుతున్నాయని మహిళలపై రోజురోజుకీ దాడులు అధికమయ్యాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి బొత్స పుష్పలత, మహిళా నేతలు సరస్వతి, రూపా, సత్యవతి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సౌకర్యాలకు పెద్ద పీట

మేయర్ హరి వెంకట కుమారి

విశాలాంధ్ర - గాజువాక: విశాఖ నగర పరిధిలో కోట్లాది రూపాయలతో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామని గ్రేటర్ విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. శుక్రవారం గాజువాక జోన్ 72వ వార్డు పరిధిలో రూ.39 లక్షల నిధులతో సీసీ రోడ్, డ్రైనేజీ పనులకు స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ విశాఖ నగరాన్ని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. గాజువాక నియోజక వర్గంలో పలు వార్డులలో అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపారు. నాగిరెడ్డి మాట్లాడుతూ గాజువాక నియోజక వర్గంలోని అన్ని వార్డులను అందంగా తీర్చి దిద్దుతున్నామని అన్నారు. వార్డు కార్పొరేటర్ ఏ.జె.స్టాలిన్ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ 72వ వార్డులో కోట్లాది రూపాయలు వెచ్చించి మౌలిక సదుపాయాలు కల్పించామని అన్నారు. మెహర్ నగర్‌లో సీసీ రోడ్, చిన గంట్యాడ నూకాలమ్మ టెంపుల్ రోడ్‌లో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశామని అన్నారు. ఈ కార్యక్ర మంలో కార్పొరేటర్‌లు ఏ.జె.స్టాలిన్, ఉరుకూటి చందు, భూపతి రాజు సుజాత, వైసిపి నాయకులు సిరట్ల వాసు, మంత్రి శంకర నారాయణ, వార్డు ప్రతినిధులు మహ్మద్ రఫీ, శ్రీ రాంరెడ్డి, కాళీ ప్రసాద్, హకీమ్, కృష్ణా రావు, సిపిఐ నాయకులు అప్పారి విష్ణు మూర్తి, జి.ఆనంద్ పాల్గొన్నారు.

జాతీయ క్వాంటమ్ మిషన్‌తో దేశ సాంకేతిక ప్రగతి

విశాలాంధ్ర - మధురవాడ: గణిత భౌతిక శాస్త్రాలు, కంప్యూటర్ సైన్స్‌లోని మౌలిక అంశాల ఆధారంగా పనిచేసే క్వాంటమ్ టెక్నాలజీతో దేశ సాంకేతిక ప్రగతి భవిష్యత్తులో కొత్త పుంతలు తొక్కనుందని ఇందుకోసం భారత ప్రభుత్వం రూ.6 వేల కోట్లతో నేషనల్ క్వాంటమ్ మిషన్ ఫండ్‌ను నెలకొల్పిందని న్యూఢిల్లీలోని జాతీయ పరిశోధన సంస్థ నేషనల్ ఫిజిక్స్ లేబోరేటరి (ఎన్‌పిఎల్) డైరెక్టర్ ప్రొఫెసర్ అచెంట వేణుగోపాల్ వెల్లడించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర విభాగం, ఇండియన్ ఫిజిక్స్ అసోసియేషన్ (ఐపిఎ) విశాఖ శాఖ సంయుక్తంగా శుక్రవారం నిర్వహించిన "యువ భౌతిక శాస్త్రవేత్తల సమా వేశం "లో ఆయన మాట్లాడారు. సాంకేతిక పరిజ్ఞానం కోసం ఇతర దేశాలపై ఆధార పడకుండా పూర్తి స్వదేశీ పరిజ్ఞానాన్ని రానున్న సంవత్సరాలలో అభి వృద్ధి చేయడానికి క్వాంటమ్ మిషన్ ఉపయోగ పడుతుందన్నారు. కార్యక్రమంలో కలకత్తాలోని క్వాంటమ్ ఎకోసిస్టమ్స్ అండ్ టెక్నాలజీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (క్యూఇటిసిఐ) డైరెక్టర్ ప్రొఫెసర్ అరుణ్ కె.పతి, గీతం విశిష్ట ప్రొఫెసర్‌లు బి.వి.ఆర్.టాటా, గురజాడ రవికుమార్, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె.ఎస్.కృష్ణ, గీతం భౌతిక శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ ఎమ్.చైతన్య, సీనియర్ ప్రొఫసర్‌లు డాక్టర్ కవిత, డాక్టర్ రమేష్ పాల్గొన్నారు.

అప్పన్న భక్తులకు తృటిలో తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర - గోపాలపట్నం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహ లక్ష్మీనృసింహ స్వామివారి కేశ ఖండనశాలలో భక్తులకు, సిబ్బందికి తృటిలో ప్రమాదం తప్పింది. కేశఖండ శాల స్లాబ్‌పై ఉన్న ప్లాస్టరింగ్ పెచ్చులు ఊడి పడ్డాయి. శుక్రవారం భక్తులు తక్కువగా రావటంతో ప్రమాదం తప్పిందని, సిబ్బంది క్షేమంగా తృటిలో తప్పించు కున్నారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. హుటా హుటిన కార్యనిర్వణాధికారి ఎస్.శ్రీనివాసమూర్తి, ఈఈ శ్రీనివాస రాజు వెళ్లి సంబంధిత ప్రదేశంలో ఎవరు అటువైపు రాకుండా తాళ్లను కట్టాలని ఆదేశించారు. ఈ భవనానికి నాటి దేవాదాయ శాఖామంత్రి యన్ యతిరాజారావు, 23 నవంబర్ 1986న శంఖుస్థాపన చేశారు.

గత ఏడాది దేవాదాయ శాఖ చీఫ్ ఇంజినీర్ ఈ భవనాన్ని పరిశీలించి, ఆంధ్ర యూనివర్సిటీ, ఆర్ అండ్ బి వారికి పరిశీలనకు పంపించి రిపోర్ట్ పంపించమని ఆదేశించారు. భవనం పై భాగంలో తలనీలాలు ఆరబెడు తుండడంతో ఆ చెమ్మకు స్లాబ్ తడిసిపోవడం వల్ల పెచ్చులు ఊడినట్టు అధికారులు గుర్తించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు సంభవించ కుండా జాగ్రత్తలు తీసుకోవాలని దేవస్థానం అధికారులకు ఈవో అదేశించారు.

సంక్షేమ బోర్డుకు తూట్లు పొడిచిన ప్రభుత్వాన్ని గద్దె దించండి

ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ వై.ఎస్.భద్రం

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: భవన నిర్మాణ సంక్షేమ బోర్డుకు తూట్లు పొడిచి కార్మికులకు సంక్షేమ ఫలితాలు అందకుండా చేసిన వై.యస్ జగ న్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఏఐటీయూసీ అనకాపల్లి జిల్లా కన్వీనర్ వై.ఎస్. భద్రం పిలుపునిచ్చారు. శుక్రవారం మామిడి పాలెం లో జరిగిన కార్మికుల సమావేశంలో మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి తండ్రి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి 2009లో రాష్ట్రంలో సంక్షేమ బోర్డు నుండి ప్రారంభించి చనిపోయిన, ప్రమాదాల బారిన పడిన కార్మికులకు బీమా పరిహారం అందిం చడంతోపాటు ఆడపిల్లలకు వివాహ ఖర్చులు, ప్రసూతి ఖర్చులు సమర్థవంతంగా అందించారని, ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం కూడా ఈ పథకాన్ని కొనసాగించగా జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన దగ్గర నుంచి సంక్షేమ బోర్డు నిలిపివేసి చనిపోయిన, ప్రమాదాలకు గురైన వారికి బీమా పరిహారాన్ని నిలిపివేశారని దీంతో భవన నిర్మాణ కార్మికులు కుటుంబాలు రోడ్డున పడ్డాయి అన్నారు. సుప్రీం కోర్టు తీర్పును సైతం తుంగలోకి తొక్కి సంక్షేమ బోర్డు నిధులు ప్రభుత్వ అవసరాలకు మళ్లించడం దుర్మార్గమన్నారు. సమావేశంలో అధ్యక్షులు గోపాలం మహా లక్ష్మి, మిత్తిపాటికాశి అప్పారావు, అప్పలకొండ, పీలా వెంకట్రావు, కర్ణం సత్తిబాబు, పీలా ఈశ్వరరావు, ఏఐటీయూసీ నాయ కులు చెల్లూరు నాగ రాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో రూ.26.54 కోట్ల విద్యా దీవెన: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: జిల్లాలో 39,773 మంది విద్యార్థులకు రూ.26 కోట్ల 54 లక్షల 2 వేల 727ల విద్యాదీవెన వారి తల్లుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో నిర్వహిచిన విద్యా దీవెన కార్యక్ర మంలో ఆయన మాట్లాడుతూ బిసి, ఎస్.సి. ఎస్.టి. మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం చేస్తున్నదని తెలిపారు. ఈ సం వత్సరం విద్యాదీవెన క్రింద వారి తల్లుల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నట్లు 35,923 మంది బి.సి. విద్యార్థులకు రూ.24కోట్ల 13 లక్షల 57వేల 291లుకుగాను 31.589 మంది వె.త.ల వారికి రూ.21 కోట్ల 21లక్షల 65వేల 270లు, 1.372 మంది ఈబిసివారికి రూ.1కోటి 08 లక్షల 55 వేల 695లు, కాపు విద్యార్థులకు 2.962 మందికి 1కోటి 83 లక్షల 36 వేల 326లు జమ చేయడం జరిగిందన్నారు. షెడ్యూల్డు కులాల 3,078 మందికి రూ.1కోటి 96 లక్షల 12 వేల 645లు, షెడ్యూల్డు తెగల విద్యార్థులు537 మందికి రూ.27 లక్షల 39 వేల 154లు, 235 మంది మైనార్టీ విద్యార్థులకు రూ.16 లక్షల 93వేల 768లు జమ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చెట్మర్ పర్సన్ బి.వరాహ సత్యవతి, బి.సి. సంక్షేమ శాఖ డి.డి. కె.రాజేశ్వరి, ఎస్.సి. సంక్షేమ శాఖ డి.డి. అజయ్ బాబు, ఎ.టి.డబ్ల్యు.ఓ. నాగశిరీష పాల్గొన్నారు.

కోడి పందేల శిబిరంపై టాస్క్‌ఫోర్స్ దాడులు

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలో గండిగుండం పరిధిలో పందెం రాయుళ్లపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఉక్కు పాదం మోపారు. అందిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం దాడులు నిర్వహించి నాలుగు కోళ్ళు, 14,250 నగదుతోపాటు 14 మందిని పట్టుకున్నారు. సెక్షన్ 41 ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ఆనందపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టి.తిరుపతిరావు తెలిపారు.

సారా తయారీ కేంద్రాలు ధ్వంసం

విశాలాంధ్ర - కే.కోటపాడు: విశాఖపట్నం విజయనగరం సరిహద్దు గ్రామాల్లో శుక్రవారం భారీ ఎత్తున సారా తయారీ కేంద్రాలను ధ్వంసం చేసినట్లు స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ శైలజారాణి తెలిపారు. రెండు జిల్లాల సరిహద్దు గ్రామాలైన పెంద్రంగి, కొత్త భూమి, కొత్తవలస మండలం ముసిరాం, రామలింగపురం గ్రామాల్లో సారా తయారికి సిద్ధంగా ఉంచిన 6,400 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసామన్నారు. సారా తయారీ దారులు పరారయ్యారని ఆమె తెలిపారు. ఈ దాడుల్లో చోడవరం అనకాపల్లి, కొత్తవలస ఎన్ఫోర్స్మెంట్ ఎస్సైలు కిరణ్ మల్లీశ్వరి, షేక్ మీరా సాహెబ్, ఇందిరాదేవి, విజయనగరం జిల్లా ఇన్స్పెక్టర్ ఎన్.రాజేశ్వరి సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా ఆర్జిత సేవలు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహ లక్ష్మీ నృసింహ స్వామివారి స్వాతి నక్షత్ర హెూమం, నిత్య కల్యాణం నయనా నందంగా జరిగాయి. వేకువ జామునే స్వయంభువులను కొలిచిన అర్చకులు బాలాలయంలోని కవచ మూర్తులకు అష్టోత్తర శత ఘటాభిషేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ కల్యాణ మండపంలో కలశాలకు పూజలు జరిపారు. స్వామి వారి జన్మ నక్షత్రం సందర్భంగా భక్తులు స్వామి వారిని దర్శించుకుని తరించారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

విశాలాంధ్ర - విశాఖ క్రైమ్: గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైంది. ఈ సంఘటన వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసు కుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుంకుమ రంగు లుంగీతో నలుపు రంగు టీ షర్టుతో సుమారు 5.3 అడుగుల 45 నుండి 50 సంవత్స రాలు ఉన్న చామన ఛాయ వ్యక్తి మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ 9440796019, 944079 628లకు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

సెమ్స్‌లో ఉచిత శిక్షణ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖపట్నం పోర్ట్ అథారిటీ సహకారంతో నిరుద్యోగ యువతకు సెమ్స్‌లో ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్ దుబే శుక్రవారం ప్రారంభించారు. మహిళా సాధికారతకు 25 మంది మహిళా నిరుద్యోగ యువతకి ఇన్వెంటరీ కంట్రోలర్ కోర్సుతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇన్వెంటరీ కంట్రోలర్ కోర్సుతో పాటు పదో తరగతి, ఇంటర్, ఏదైనా డిగ్రీ, ఐ.టి.ఐ ఫిట్టర్, వెల్డర్, ఎలక్ట్రీషియన్, డిప్లొమా/ ఇంజనీరింగ్ మెకానికల్, ఎలక్ట్రికల్ ఉత్తీర్ణులైన విశాఖపట్నం పోర్ట్ పరిసర ప్రాంత నిరుద్యోగ యువతి యువకులకు కొరియర్ సూపర్వైజర్, వేర్ హౌస్ ఎగ్జిక్యూటివ్ పిక్కర్, సి.ఎన్.సి ఆపరేటర్, వెల్డర్ ఎలక్ట్రీషియన్ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆసక్తి కలిగిన పోర్ట్ పరిసర ప్రాంత అభ్యర్థులు దరఖాస్తు కొరకు 9948183865కి సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోర్ట్ సీనియర్ డిప్యూటీ సెక్రటరీ ఎం.శంకర బాబు, సెమ్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.సేతు మాధవన్, సెమ్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కమాండర్ గోపి కృష్ణ (రిటైర్డ్) పాల్గొన్నారు.

ఎం.ఎస్.ఎం.ఈ. సర్వే అండ్ సపోర్ట్ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ఎం.ఎస్.ఎం.ఈ. (మైక్రో, స్మాల్ మీడియం ఎంటర్ ప్రైజస్) సర్వే అండ్ సపోర్ట్ పోస్టరును జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ శుక్రవారం తన ఛాంబరులో విడుదల చేశారు. ఈ సర్వే కోసం మొబైల్ యాప్‌ను రూపొందించినట్లు ఈ సందర్భంగా జేసీ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పట్టణ ప్రాంతాల్లో వార్డు అమెనిటీ సెక్రటరీలు ఈ సర్వేను మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తారని చెప్పారు. ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, అడిషనల్ డెవలప్మెంట్ కమిషనర్ల ద్వారా ఈ సర్వే పురోగతిని జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పర్యవేక్షిస్తుందని జేసీ వివరించారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సిహెచ్. గణ పతి, డీఎల్‌డీఓ ఆర్.పూర్ణిమాదేవి పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎస్టీ కమిషన్ సభ్యురాలు



విశాలాంధ్ర - అనంతగిరి: జిల్లా కలెక్టర్ విజయ సునీతను ఎస్టీ కమిషన్ సభ్యురాలు కొర్ర రామలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్‌ను కలెక్టర్ ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి గిరిజన సమస్యలపై సానుకూలంగా స్పందించాలని ఆమె కోరారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర - అరకులోయ: విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భరత్ కుమార్ నాయక్ పేర్కొన్నారు. భారత ప్రభుత్వ కేంద్ర యువజన వ్యవహారాల, క్రీడల మంత్రిత్వ శాఖ విశాఖపట్నం ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ 2024 అరకులో నిర్వహించారు. పోటీలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల పిడి ఎస్.అప్పారావు, పిఇటి ఎస్.నారాయణ పర్యవేక్షణలో విద్యార్థులు వాలీబాల్, కబడ్డీ పోటీలలో పాల్గొన్నారు. క్రీడ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్, స్పోర్ట్స్ విభాగం ఇన్‌చార్జ్ పి.నాగబాబు, ఎన్ఎస్ఎస్ పీఓ వై.విజయలక్ష్మి చేతుల మీదుగా మెడల్స్, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ మేరకు విశాఖపట్నం జిల్లా ఎన్‌వైకేయూ అధికారి జి.మహేశ్వరరావుకు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బురుడీ కొట్టించిన నకిలీ విద్యా వాలంటీర్

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలో ఒక ఇంటర్మీడియట్ చదువుకున్న యువకుడు విద్యాశాఖ వాలంటీర్ అని చెప్పి వాళ్ళ స్కూలులో సందర్శన చేసి విద్యాశాఖ అధికారులతో పాటు ఉపాధ్యాయులను బురుడి కొట్టించాడు. జిల్లా విద్యా వాలంటీర్ నంటూ ఆనందపురం మండలంలో హల్ చల్ చేసిన నకిలీ విద్యా వాలంటీర్ చరణ్ ను అన్ని కోణాల నుండి విచారిస్తున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు. ఆనందపురం మండలం గిడిజాల పంచాయతీ దిబ్బడి పాలెంకి చెందిన చరణ్ అనే యువకుడు జిల్లా విద్యా వాలంటరీనని పలు పాఠశాలలను పరిశీలించి ఉపాధ్యాయులతో జూమ్ మీటింగ్లు ఆన్లైన్ మీటింగ్లు పెట్టడంతో అనుమానం వచ్చిన ఉపాధ్యాయులు డీఈఓను సంప్రదించగా నకిలీ వాలంటీర్ అని తేలడంతో కొంతమంది ఉపాధ్యాయులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. స్టేషన్ పిలిపించిన చరణ్ ఎంఈఓ -1 పద్మావతి ఆదేశాల మేరకే పాఠశాల పరిశీలన చేశానన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్నాడని అనుమతి ఇవ్వాలని చరణ్ బంధువులు కోరారని పోలీసులు తెలిపారు. ఇంటర్ విద్యార్థి జిల్లా విద్యా వలంటీర్నని చెప్పుకోవడంపై పోలీసులు ఆశ్చర్యం వ్యక్తం చేసి పరిశీలిస్తున్నామన్నారు. ఇదే సమయంలో యువకుడితోపాటు ఆనందపురం ఎంఈవోపై కూడా యూటీఎఫ్ నాయకులు ఫిర్యాదు చేశారు. నకిలీ అధికారి ఫోన్ నంబరును మండలస్థాయి వాట్సాప్ గ్రూప్లో చేర్చ డంతోపాటు రెండురోజులపాటు గూగూల్ మీట్ నిర్వహించిన చరణ్ వ్యవహారంపై జిల్లా విద్యాశాఖ అధికారులు తొలుత తీవ్రంగా పరిగణించారు. ఈ వ్యవహారంలో నిర్లక్ష్యంగా ఉన్న ఆనందపురం ఎంఈవోపై తక్షణమే చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ డీఈవో కార్యాలయం వర్గాలు మీనమేషాలు లెక్కిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నకిలీ విద్యా వాలంటీర్ వ్యవహారంపై పూర్తిగా దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

సంతకం పెట్టకపోతే పెట్టలేదని చెప్పొచ్చు కదా

విశాలాంధ్ర - సీలేరు: పాడేరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యుడు మత్సరాస విశ్వేశ్వరరాజు ఎస్టీ కమీషన్ నివేదిక మీద సంతకం పెట్టకపోతే పెట్టలేదని చెప్పొచ్చు కదా అని సిపిఐ మండల కార్యదర్శి కంకిపాటి సత్తిబాబు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ బోయ వాల్మీలను గిరిజన జాబితాలో కలపొచ్చని ఎస్టీ కమీషన్ నివేదిక ఇస్తే, ఆ నివేదిక ఆధారంగానే బోయ వాల్మీకులను గిరిజన జాబితాలో కలపాలని సాక్షాత్తు ముఖ్యమంత్రి శాసన సభలో చెప్పారన్నారు. ఎస్టీ కమీషన్ చైర్మన్గా ఉన్న కుంభ రవిబాబు, ఎస్టీ కమీషన్ సభ్యులుగా ఉన్న విశ్వేశ్వరరాజు గానీ మిగతా వారు కానీ ఎందుకు నివేదిక ఇచ్చారని, ఎస్టీ కమీషన్ ఎటువంటి రిపోర్ట్ ఇచ్చిందో చెప్పాలని ఆ నివేదికలో విశ్వేశ్వరరాజుతో పాటు మిగతా వారు సంతకం పెట్టరో లేదో తెలిపాలన్నారు.

సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడొద్దు

విశాలాంధ్ర - దేవరాపల్లి: మండలంలో కొత్తపెంట ములకలాపల్లి గ్రామాల్లో సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడొద్దని దేవరాపల్లి స్థానిక పోలిస్ స్టేషన్ ఎస్సై డి.నాగేంద్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల మండలంలో జరుగుతున్న దొంగతనాలను గురించి తెలియజేసి, ప్రజలు వద్ద ఉన్న నగదు, బంగారం, విలువైన సామాగ్రి జాగ్రత్తగా భద్రపరుచుకోవాలన్నారు. అనుమతి లేకుండా చట్ట వ్యతిరేకంగా మద్యం అమ్మకాలు జరిపే వారిపై తగిన కేసు నమోదు చేయవలసి వస్తుందన్నారు. జూదం, పేకాట, కోడి పందేలు వంటి సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు గ్రామ చుట్టుపక్కల ఎక్కడైనా జరిగితే దేవరాపల్లి పోలీసులకు వెంటనే సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బ ంది దేముడు, సూరిబాబు కొత్తపెం ట మహిళా సంరక్షణ కార్యదర్శి రొంగలి భవానీ, కొత్తపెంట సర్పంచ్ రొంగలి వెంకట్రావు, మాజీ సర్పంచ్ రొంగలి శంకర్రావు పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఈ చైర్మన్కు అభినందనలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: ఎంఎస్ఎంఈ చైర్మన్ నియమితులై ప్రమాణ స్వీకారం చేసిన డివి సూర్యనారాయణరాజుకు పాయకరావుపేటకు చెందిన పలువురు నాయకులు ఘనంగా అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్ఛార్జి, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, వైసీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, నాయకులు వీసం రామకృష్ణ, దేవవరపు సూర్యచక్రం, జడ్పీటీసీ లంకా సూర్యనారాయణ, దేవవరపు రాజేష్ఖన్నా, ధనిశెట్టి బాబూరావు, గూటూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావారాలపై దాడులు

విశాలాంధ్ర - ఎటపాక: పేకాట స్థావారాల పై ఎటపాక పోలీసులు దాడులు నిర్వహించారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీ, చింతూరు ఏఎస్పీ ఆదేశాల మేరకు ఎటపాక సిఐ, ఎస్సై పర్యవేక్షణలో శుక్రవారం గుండాల, పురుషోత్తం పట్నం మధ్య సమీపంలో జమాయిల్ తోటలో పేకాట నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో ఎస్సై పార్థ సారధి బృదంతో దాడులు చేయగా అక్కడ కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుచుండగా పోలీస్ సిబ్బంది వారిని చాక చక్యంగా పట్టుకున్నారు. వారి వద్ద నుండి 8200రూపాయలు, స్వాధీనం చేసుకొని 5గురు నిందితులను పట్టుకొని స్టేషన్కి తరలించారు.

పూడిమడక తీరంలో తాబేళ్లు మృత్యు ఘోష

విశాలంధ్ర - అచ్యుతాపురం: ఏపీఐఐసీ, బ్రాండిక్స్ రసాయన వ్యర్థ జలాల పైపు లైన్ కాలుష్యం వలన పెద్ద ఎత్తున తాబేళ్లు, చేపలు చనిపోతున్నాయని జనసేన పార్టీ మత్స్యకార విభాగం జిల్లా నాయకులు చోడిపల్లి అప్పారావు ఆరోపించారు. పూడిమడక తీరం కాలుష్యంకు కారణమైన యాజమాన్యాలుపై చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మృత్యువాత పడిన తాబేళ్లను పరిశీలించారు. గత వారం రోజులుగా పూడిమడక సముద్రతీరం వెంబడి పదుల సంఖ్యలో అరుదైన జాతికి చెందిన తాబేళ్ళు చనిపోయి తీరానికి చేరుతున్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తీరంలో కాలుష్యంకు కారణమైన పార్మా కంపెనీల యాజమాన్యంపై, ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్వహించిన యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కబ్జా స్థలాన్ని పరిశీలించి వృద్ధురాలికి న్యాయం చేసిన సీపీ



విశాలాంధ్ర - పీఎం పాలెం: మధురవాడలోని ఖాళీ స్థలాన్ని కొందరు కబ్జా చేస్తున్నారని ఓ వృద్ధురాలు భాస్కరదేవి డయల్ యువర్ సీపీలో రవిశంకర్కు ఫిర్యాదు చేయగా కబ్జాకు గురైన స్థలాన్ని సీపీ రవిశంకర్, జాయింట్ సీపీ కే.ఫక్కీరప్ప కాగినెల్లి పరిశీలించారు. సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సి.హెచ్ వెంకటరావు అసోసియేషన్ స్టేట్ సెక్రటరీ టీ.ఎస్ ప్రసాదంతో పాటూ చేరుకొని కబ్జా చేయుటకు ప్రయత్నిస్తున్న ఖాళీ స్థలాన్ని పరిశీలించి వృద్ధురాలి సమస్యను పరిష్కరించారు. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో భూకబ్జాలకు పాల్పడే భూకబ్జాదారులపై పూర్తి విచారణ జరిపి వారి చేస్తున్న అక్రమాలను గుర్తించి, వారి వారి భూకబ్జా చర్యలను పరిగణలోనికి తీసుకొని వారిపై పి.డి యాక్ట్ నమోదు చేశారు.

ప్రయోగ పరికరాల ప్రదర్శనను తిలకించిన రిజిస్ట్రార్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్రవిశ్వవిద్యాలయం సైకాలజీ విభాగంలో ఏర్పాటుచేసిన వివిధ మానసిక పరీక్షల పరికరాల ప్రదర్శను ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ సందర్శించారు. నేషనల్ సైన్స్ డేని పురస్కరిం చుకుని విభాగంలో ఏర్పాటు చేసిన మూడు రోజుల ప్రదర్శన ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వివిధ మానసిక సమస్యలను గుర్తించ డానికి, వ్యక్తి సైకాలజీని తెలుసుకోవడానికి ఉపయోగించే సాంకేతిక పద్ధ తులు, విధానాలను విభాగాధిపతి ఆచార్య ఎం.వి.ఆర్ రాజు వివరించారు. పెద్దసంఖ్యలో నగరంలోని వివిధ కళాశాలల విద్యార్థులు విచ్చేసి ఈ ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా విభాగం తరపున రిజిస్ట్రార్ జేమ్స్ స్టీఫెన్ ను సత్కరించారు.

రికార్డు ధర పలికిన గోదావరి రేవు పాట

విశాలాంధ్ర - కూనవరం: కూనవరం రుద్రమకోట మధ్య గోదావరి పడవ రేవు వేలంపాట చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 80 లక్షల రూపాయలకు పలికి రికార్డు సృష్టించింది. గత ఏడాది 36 లక్షల 30 వేలకు పోయిన రేవు పాట ఈసారి అమాంతం రెట్టింపు అయింది. విఆర్ పురం మండలం పోచవరం గ్రామానికి చెందిన ఓళ్ళ బాపూజీ రెడ్డి 80 లక్షల రూపాయలు గరిష్టంగా పాడి పాటను కైవస చేసుకోవడం జరిగింది. కాగా రేవు దాటేందుకు మనిషికి 40 రూపాయలు, మోటార్ సైకిల్కి 50 రూపాయలు, మేకలు గొర్రెలకు 20 రూపాయలు మాత్రమే తీసుకోవాలని ధరలు నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూనవరం ప్రజాప్రతినిధులు, వేలేరుపాడు మండల ప్రజాప్రతినిధులు, కూనవరం ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కోల్గేట్ బ్రైట్ స్మైల్స్, బ్రైట్ ఫ్యూచర్స్ ప్రోగ్రామ్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: కోల్గేట్ తన ఫ్లాగ్షిప్ ప్రోగ్రాం, బ్రైట్ స్మైల్స్, బ్రైట్ ఫ్యూచర్స్ (బి.ఎస్.బి.ఎఫ్.) ద్వారా బిలియన్ స్మైల్స్ను అందించడానికి కట్టుబడి ఉంది. 1976లో ప్రారంభమైనప్పటి నుండి, ఈ ప్రోగ్రామ్, భారతదేశంలోని 171 మిలియన్లకు పైగా పిల్లల జీవితాలను సానుకూలంగా ప్రభావితం చేసింది, అవసరమైన మౌఖిక సంరక్షణ అలవాట్లు, పొగాకు నివారణ అవగాహన మరియు మౌఖిక ఆరోగ్యానికి మంచి పోషకాహారాన్ని ప్రోత్సహిస్తుంది. యునిసెఫ్, భారతదేశం ద్వారా పొదిగే పోషకాహారంపై ప్రఖ్యాత నాలెడ్జ్ మరియు రిసోర్స్ ప్లాట్ఫారమ్ అయిన ఇంపాక్ట్ 4 న్యూట్రీషన్ తో కోల్గేట్ భాగస్వామ్యం కుదుర్చుకుంది.

నేడు పలు కార్యక్రమాల్లో అవంతి

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండల పరిధిలో శనివారం భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని ఎంపీడీఓ ఎస్.అప్పలనాయుడు తెలిపారు. అందులో భాగంగా ఆనందపురం పంచాయతీ పరిధిలో జగనన్న రిజిస్ట్రేషన్ ఇల్ల పట్టాల పంపిణీ, చందక పంచాయతీ పరిధిలో వాటర్ స్కీం, ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వాటికి సంబంధించి పట్టాలు పంపిణీ చేసి అనంతరం సొంట్యం పంచాయతీలో 4 గంటలకు పట్టాల పంపిణీ చేస్తారన్నారు.

స్పెషల్ డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేయాలి

విశాలాంధ్ర - సీలేరు: ఏజెన్సీ లోని ఉపాధ్యాయ పోస్టులన్నీ ప్రత్యేక డీఎస్సీ ద్వారా నిరుద్యోగ గిరిజనులతోనే భర్తీ చేయాలని టీఎన్ఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి ముక్కల కళ్యాణి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ జీవో నెంబర్ త్రీ రద్దుతో గిరిజన యువతి యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక నష్టపోయారన్నారు. జీవో నెంబర్ 3 పునరుద్ధరణకు ప్రతి ఒక్కరు కఅషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీకే వీధి మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంట బుజ్జిబాబు, టిడిపి నేతలు కొర్ర రాంబాబు రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

పట్టుబడిన పందెంరాయళ్లు

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలం పోలీస్ స్టేషన్ సీఐ శ్రీధర్ తెలిపిన వివరాలు మేరకు పాంద్రంగి పంచాయతీ సామయ్యవలస గ్రామానికి ఆనుకొని ఉన్న గోస్తనీ నది పక్కన ఉన్న మామిడి తోటలో కొంతమంది కోడిపందేలు ఆడుతున్నారని సమాచారంతో సిఐ శ్రీధర్, సిబ్బంది కలసివెళ్లి దాడులు చేశారు. సుమారు పదిమంది ఆటగాళ్లను ,నాలుగు కోళ్లను, 10 బైకులను, ఏడు సెల్ ఫోన్లను, సుమారు 15,640 రూపాయల డబ్బులతో పట్టుబడినట్టు తెలిపారు. ఈ పది మందిని స్టేషన్కు తీసుకొని వచ్చి9(2) ఆంధ్రప్రదేశ్ గేమింగ్ ఆక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

వీఎంఆర్డీఏ అభివృద్ధికి కృషి

చైర్మన్గా చంద్రమౌళి బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - విశాఖ: వీఎంఆర్డీఏ అభివృద్ధికి తన వంతు పూర్తి కృషి చేస్తానని, తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని నూతన చైర్మన్ సనవల చంద్రమౌళి అన్నారు. విఎంఆర్డీఏ చైర్మన్ గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సిరిపురం వుడా చిల్డ్రన్స్ ఏరీనాలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వైసీపీలో వార్డు స్థాయి నుంచి కష్టపడి తాను ఈ స్థాయికి చేరుకున్నానన్నారు. ఎన్నికల్లో వైసీపీ విజయమే లక్ష్యంగా అందరినీ కలుపుకొని పని చేస్తానని చెప్పారు. వీఎంఆర్డీఏ పరిధిలోని నాలుగు వేల ఎకరాల్లో జగనన్న ఇళ్ల నిర్మాణం జరుగుతోందని, పేదలకు ఇళ్లు అందేలా కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్సీ వరుదు కల్యాణి మాట్లాడుతూ విశాఖ అభివృద్ధికి చంద్ర మౌళి కృషి చేయాలని కోరారు. విశాఖ జిల్లా గ్రంధాలయ చైర్మన్ కొండా రాజీవ్ గాంధీ, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, వైసీపీ మహిళా జోనల్ ఇన్చార్జి పీలా వెంకట లక్ష్మి, వైసీపీ మహిళా అధ్యక్షురాలు కృపాజ్యోతి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోని శివరామకృష్ణ, మైనారిటీ విభాగం అధ్యక్షులు కేవీ బాబా, కార్పొరేటర్లు వంశీ రెడ్డి, సారిపల్లి గోవింద్, శశికళ పాల్గొన్నారు.

పెంచిన రేట్లు చెల్లించేందుకు భవన యజమానులు సహకరించాలి

సంఘం అధ్యక్షుడు మజ్జూరి నారాయణరావు

విశాలాంధ్ర - పాయకరావుపేట: పెంచిన భవన కార్మికుల కూలీ రేట్లను చెల్లించేందుకు భవన యజమానులు సహకరించాలని పాయకరావుపేట, తుని తాపీ పనివారుల సంఘం గౌరవ అధ్యక్షుడు మజ్జూరి నారాయణ రావు కోరారు. సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్త రేట్లు ఈనెల 9వ తేదీ నుండి అమల్లోకి వస్తాయన్నారు. పెంచిన భవన కార్మికుల కూలీ రేట్లకు సంబందించి కరపత్రాలు విడుదల చేశారు. మేస్త్రికి రూ.50 పెంచి రూ.850గాను, మగ కూలికి రూ.50 పెంచి రూ.700గాను, ఆడ కూలికి రూ.50 పెంచి రూ.550గాను రేట్లు పెంచినట్లు తెలిపారు. భవన నిర్మాణ కార్మికులకు తన పూర్తి సహాయ, సహకారాలు అందిస్తానని తెలిపారు. ప్రతీ కార్మికుడు 8గంటలు పనిచేయాలని, లేదంటే రూ.1000 జరిమానా వేస్తారని, ఒక మేస్త్రి ఒప్పందం కుదుర్చుకున్న పనిని వేరే మేస్త్రి చేయరాదని తెలిపారు. ముందుగా మాట్లాడుకున్న రేటు కన్నా వేరే మేస్త్రి తక్కువకు చేస్తే రూ.20 వేలు జరిమానా విధిస్తామని తెలిపారు. ప్రతీ ఒక్క భవన నిర్మాణ కార్మికుడు విధిగా భీమా చేయిం చుకోవాలని మజ్జూరి నారాయణరావు కోరారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు కూంద్రపు చిన్నారావు, చందా శ్రీనివాసరావు, మేకల సత్తి బాబు, కూంద్రపు చంటి, గెద్దమూరి సత్యనారాయణ, పంపనబోయిన చంటి పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సిపిఎం మండల శ్రేణులు కార్యకర్తలు కృషి చేయాలని, ఎన్నికల బూత్ ఏజెంటు పార్టీ విధించే నిర్దిష్ట లక్ష్యాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని సిపిఎం రాష్ట్ర వర్గ సభ్యులు మంతెన సీతారాం పేర్కొన్నారు. మండల కేంద్రమైన రేకపల్లి సిపిఎం కార్యాలయంలో వంకు సత్తిబాబు అధ్యక్షతన ఆ పార్టీ మండల నాయకుల సమావేశం శుక్రవారం నిర్వహిం చారు. రాష్ట్ర వర్గ సభ్యులు మంతెన సీతా రాం మాట్లాడుతూ గెలుపే లక్ష్యంగా పార్టీ ఎవరిని అభ్యర్థిగా నియమించినా గెలుపునకు కృషి చేయాలన్నారు. నిర్వాసితుల తరుపున నిలబడి పోరాడేది సిపిఎం పార్టీ అందుకే ప్రజలు వైసీపీని ఇంటికి సాగనంపుతారని టిడిపి జనసేన వైసిపి ప్రభుత్వాలు వచ్చిన పోలవరం గురించి ఏ ఎమ్మెల్యే మాట్లాడడని అదే సిపిఎం పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ఉంటే దీనిపైన పోరాడి సాధిస్తారని నిర్వాసితులకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పూనం సత్యనారాయణ, మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, పంకు సత్తిబాబు, కుంజ నాగిరెడ్డి, వడ్లది రమేష్, తోడం రాజు, పులి సంతోష్ కుమార్, తుర్రం బాబురావు, రెడ్డి గూటాల శ్రీనివాసరావు, కారం సుందరయ్య, సత్యనారాయణ, సీనియర్ నాయకులు సిహెచ్.సుబ్బారావు పాల్గొన్నారు.

ముస్లింలకు టికెట్ ఇచ్చే పార్టీనే గెలిపిస్తాం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖపట్నంలో ఎంపీగా పోటీ చేయడానికి ముస్లింలు కూడా అర్హులేనని, కనీసం ప్రధాన రాజకీయ పార్టీలు ఒక అసెంబ్లీ నియోజకవర్గాన్ని అయినా ముస్లింలకు కేటాయించాలని మక్కా మసీదు అధ్యక్షుడు షేక్ మున్నీర్ కోరారు. ఈ మేరకు జగదాంబ కూడలి వద్ద గల మక్కా మసీదు ఎదుట జుమా నమాజ్ అనంతరం మున్నీర్ ఆధ్వర్యంలో ముస్లింలు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా షేక్ మున్నీర్ మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో 34 అసెంబ్లీ స్థానాలు వున్నాయని, జిల్లా జనాభాలో ముస్లింలు రెండో స్థానంలో వున్నా సరే చట్ట సభల్లో సరైన ప్రాతినిధ్యం లేదని విచారం వ్యక్తం చేశారు. ముస్లింల సమస్యల పరిష్కారం కోసం చట్ట సభల్లో ప్రాతినిధ్యం కావాలి అని కోరారు. విశాఖ జిల్లా బాగా అభివృద్ధి చెందిందని జిల్లాలో మూడు లక్షల 50 వేల ముస్లిం జనాభా వుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ముస్లింలకు టికెట్ ఇచ్చే పార్టీ నీ గెలిపిస్తాం అని పేర్కొన్నారు. దక్షిణ నియోజక వర్గంలో 25 వేల ముస్లిం ఓటర్లు వున్నారు అని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ప్రధాన పార్టీలు ముస్లింలకు టికెట్ ఇవ్వాలని కోరారు. నగరంలో 120 మసీదులు వున్నాయి అని గుర్తు చేశారు. మక్కా మసీదు జాయింట్ సెక్రటరీ బషీర్ అహ్మద్ మాట్లాడుతూ ముస్లింల సమస్యల పరిష్కారం కోసం వచ్చే ఎన్నికల్లో ప్రధాన పార్టీలు ముస్లింలకు ఎం ఎల్ ఎ టిక్కెట్ కేటాయించాలని కోరారు.

ఏప్రిల్ 25న గురుకుల విద్యాలయాల ప్రవేశ పరీక్ష



విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ఏప్రిల్ 25వ తేదీన జరిగే ఆంధ్ర ప్రదేశ్ గురుకుల విద్యాలయాల ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి వెంకటలక్ష్మమ్మ తెలిపారు. శుక్రవారం డి.ఈ.ఓ. కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆమె గురుకుల విద్యాలయాల సంస్థ పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురుకు లాలలో విలవలతో కూడిన విద్య, ఉచిత వసతి, సంరక్షణ, పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ వుంటుందని కనుక ఉన్నత పాఠశాల విద్యకు ఎపిఆర్ ఎస్ కేట్, ఇంటర్మీడియేట్, డిగ్రీలకు ఎపిఆర్ జెసి, డిసి సెట్ ప్రవేశ పరీక్షలు జరుగుతాయన్నారు. మార్చి 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు ఆన్లైన్ http://aprs.apcfss.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పరీక్షలు అన్ని జిల్లాల ప్రధాన కేంద్రాలలో జరుగుతాయని వెల్లడించారు. కార్యక్రమంలో ఎ.పి.ఆర్.జె.సి. (బాలురు) నర్సీపట్నం ప్రిన్సిపాల్ వి.వి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నర్సీపట్నంలో బాలుర, విజయ నగరం జిల్లా తాటిపూడిలో బాలికల విద్యాలయాలు వున్నాయని చెప్పారు. బాలుర గురుకుల విద్యాలయం నర్సీపట్నంలో 5వ తరగతిలో ప్రవేశానికి 80 సీట్లు, 6,7,8 తరగతులకు ఖాళీలను బట్టి సీట్లు వుంటాయని చెప్పారు. ఎపిఆర్ఎస్ కేట్ పరీక్షలు ఉదయం, ఎపిఆర్జెసి, డిసి సెట్ పరీక్షలు మధ్యాహ్నం జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాటిపూడి ప్రిన్సిపాల్ డి.ప్రమీలాదేవి తదితరులు పాల్గొన్నారు.

డమ్మీ తుపాకీతో హల్చల్ చేసిన రౌడీషీటర్ అరెస్ట్

విశాలాంధ్ర - విశాఖ క్రైం : విశాఖ జిల్లాలో డమ్మీ తుపాకీతో కలకలం రేపిన రౌడి షీటర్ డ్రోన్ సతీష్ అలియాస్ గసగసాలు, వంశీ కుమార్ లను అదుపులోకి తీసుకున్నట్లు డిసీపీ ఎం సత్యన్నారాయణ వెల్లడించారు. ఎవరైనా సమాజానికి హాని తలపెట్టే విధంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రౌడీయిజం చేస్తున్న ఏ ఒక్కరిని ఉపేక్షించేది లేదని వారిపై కఠినమైన చర్యలు తప్పకుండా ఉంటాయని ఆయన అన్నారు. విశాఖపట్నం వన్టౌన్ పోలిస్ స్టేషన్లో మీడియా సమావేశంలో డిసీపీ ఎం సత్యన్నారాయణ మాట్లాడుతూ వన్టౌన్ ఏరియా, విశాఖపట్నంవద్ద ములగాడ పవన్ కుమార్ అనే వ్యక్తిని ధోనిసతీష్ అలియాస్ సగసలు మరియు మనోజ్ కుమార్ అలియాస్ మారి అనేవ్యక్తులు వారియొక్క ద్విచక్రవాహనముపై వచ్చి ములగాడ పవన్ కుమార్ను కొట్టారన్నారు. నిందితుడ్ని అరెస్ట్ చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు నిందితులనుండి 12 మొబైల్ ఫోన్లు మరియు 2,500/-రూలు, ఒక డమ్మీపిస్టల్, ఒకద్విచక్ర వాహనమును స్వాధీనం చేసుకుని అరెస్టు చేయడం జరిగిందని డిసీపీ వెల్లడించారు.

ఎడ్లవానిపాలెం రామాలయాన్ని సందర్శించిన టీటీడీ అధికారులు

విశాలాంధ్ర - కే.కోటపాడు: తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు మండలంలోని వారాడ శివారు ఎడ్లవానిపాలెం రామాలయాన్ని సందర్శి ంచారు. పురాణ పండితులు ఎస్కే చంద్రమౌళీశ్వర శర్మ సత్యనారాయణ ఆలయ పరిసరాలను, భక్తుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. శర్మ మాట్లాడుతూ డిప్యూటీ ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ఆదేశాల మేరకు ఇక్కడి రామాలయానికి ఉత్సవ మూలవిరాట్ విగ్రహాలను అందజేసేం దుకు తగిన అనుకూల పరిస్థితులు ఉన్నవి లేనివి పరిశీలించేందుకు వచ్చా మన్నారు. ఆలయ నిర్మాణం ప్రజలంతా కలసికట్టుగా నిర్మించుకొని నిర్వహిం చుకుంటున్నారని సంతృప్తిని వ్యక్తం చేశారు. రామాలయ కమిటీ సభ్యురాలు ఎడ్ల రమణమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గొర్రెపోటు వెంకట్రావు, గనివాడ సత్యం, ఎడ్ల సన్ని బాబు, వెంకు నాయుడు, సత్యనారాయణ, ఎడ్ల సింహాద్రి అప్పుడు తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలపై అవగాహన

విశాలాంధ్ర - మారేడుమిల్లి: మారేడుమిల్లి ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ టి.అరుణకుమారి, రంపచోడవరం ప్రిన్సిపాల్ విఠల్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఏకలవ్య పాఠశాలలో భూసార పరీక్షలపై విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా ఆత్మ ప్రాజెక్టు అధికారిణి జ్యోతిర్మయి విద్యార్థులకు మట్టి నమూనాలు ఏవిధంగా సేకరించాలి వాటి ఉప యోగాలు తెలిపారు. సైంటిస్ట్ కెవికె క్రాంతి కుమార్ మట్టిలో ఉండే పోషకాలు మొక్కలకు పంటలకు పంటలకు ఏవిధంగా ఉపయోగ పడతాయో వివరిం చారు. ఈ కార్యక్రమంలో మారేడుమిల్లి రసాది కారి, వెంకటేశ్వరావు, డాక్టర్ వైఎస్సార్ ల్యాబ్ అధికారి సత్య దేవి, ఆత్మ ఎటిఎం, ఏకలవ్య సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పనకు చర్యలు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: జిల్లాలోని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున పేర్కొన్నారు. వికలాంగుల సౌకర్యార్థం ర్యాంపులు వేశామని, ఇతర వసతులు కల్పించామని, ఓటర్లకు తాగునీరు, పోలింగ్ కేంద్రంలో కాంతి బాగా ఉండేలా విద్యుత్ సంబంధిత సౌకర్యాలు కల్పించామని చెప్పారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయని, అన్ని స్థాయిల్లో అవసరమైన సిబ్బంది కేటాయింపులు జరిగిపోయాయని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనాకు జిల్లా కలెక్టర్ వివరించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా విజయవాడ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ జిల్లాల కలెక్టర్లతో శుక్రవారం సాయంత్రం సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, ఈఆర్వోలు పాల్గొన్నారు.

పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: పోలీసు సిబ్బంది సమస్యలు పరిష్క రించేందుకే గ్రీవెన్స్ నిర్వహిస్తున్న జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయం లో శుక్రవారం జరిగిన గ్రీవెన్స్కు పోలీసు సిబ్బంది హాజరై, వారి అనారోగ్య, ఉద్యోగ, వ్యక్తిగత సమస్యలను విన్నవించు కున్నారు. ఎస్పీ వారి విన్నపములను పరిశీలించి, సానుకూలంగా స్పందించి, సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

విశాలాంధ్ర - మారేడుమిల్లి: ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలు అధికారులు సమక్షంలో స్థానిక ఏపీ రెసిడెన్సియల్ కళాశాలలో ప్రారంభం అయ్యాయి. విద్యార్థులకు అన్ని రకాల సాకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఏపీఆర్ కాలేజ్ ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఏపీఆర్ కాలేజీ నుండి 171, జూనియర్ కాలేజీ నుండి 100, కస్తూరి భా నుండి 39 మంది మొత్తం 310మంది విద్యార్థులు హాజరైనట్టు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

చింతపల్లి: ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం చింతపల్లి మండల కేంద్రంలో ప్రారంభమైన ఇంటర్ పరీక్ష కేంద్రాలను స్థానిక ఏఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆధ్వర్యంలో సీఐ రమేష్ పర్యవేక్షణలో కళాశాలల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏ ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ గురుకుల కళాశాలను సందర్శించారు. అన్ని ఏర్పాట్లు పరిశీలించి గురుకుల కళాశాల ప్రధానాచార్యులు రామేశ్వరం పరీక్షా కేంద్రాల తీరుతెనులపై దిశ నిర్దేశం చేశారు. జూనియర్ కళాశాలలో మొదటి ఏడాది విద్యార్థులు 250 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 393 మంది కాగా, ఏపీ గురుకుల జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 230, ద్వితీయ సంవత్సరం 236 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. పరీక్షలు రాసే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించామని కళాశాలల ప్రిన్సిపల్స్ శివకుమార్, రామేశ్వరం లు తెలిపారు.



హుకుంపేట: స్థానిక జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని స్థానిక జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ కే.సింహాచలం నాయుడు తెలిపారు. కస్తూర్భాగాంధీ కళాశాల, ఓకేషనల్ కళాశాల, జూనియర్ కళాశాల్లో చదువుతున్న మొత్తం 367 మంది విద్యార్థిని, విద్యార్థులల్లో 320 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. రెండు సంవత్సరం ఇంటర్ విద్యార్థులకు శనివారం నుంచి పరీక్షలు జరుగుతాయని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రంలో స్థానిక సిఐ ఎస్ఎస్ నాయుడు, ఎస్ఐ సతీష్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

జనసేనలో చేరికలు



విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: వడ్డాది గ్రామంలో జనసేన పార్టీ మండల శాఖ కారదర్శి సయ్యపురెడ్డి నవీన్ ఆధ్వర్యంలో 60 మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి జనసేనలో చేరారు. ఈ కార్యక్రమానికి చోడవరం నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ పివిఎస్ఎన్ రాజు హాజరయ్యారు. జనసేన తెదేపా ఉమ్మడిగా ఎవరికి టిక్కెట్ ఇచ్చినా అందరూ ఏకస్తులై అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు. అనంతరం నియోజకవర్గం ఇంచార్జి రాజు మాట్లాడుతూ జనసేన పార్టీ ఆశయ సాధన కోసం పనిచేస్తుందన్నారు. జనసేన సిద్ధాంతాలు నమ్మి వచ్చిన ప్రతి ఒక్కరికి జనసేన పార్టీ సముచితమైనటువంటి స్థానాన్ని ఇస్తుందన్నారు. జనసేనలో చేరిన యువకుల అందరికీ కూడా కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో బుచ్చయ్యపేట మండల జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

ఏపీకి ప్రత్యేక హోదా అందని ద్రాక్ష కారాదు

రాష్ట్ర కాంగ్రెస్ ఓబిసి డిపార్ట్మెంట్ చైర్మన్

మూల వెంకటరావు

విశాలాంధ్ర - పెందుర్తి : ఏపీకి ప్రత్యేక హోదా అందని ద్రాక్ష కారాదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఓబిసి డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు అన్నారు. ప్రత్యేక హోదాతోనే నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యంమని ఆయన స్పష్టం చేశారు. ఆనాడు పార్లమెంట్ లో మోదీ, వెంకయ్య నాయుడు రాష్ట్రానికి ప్రత్యేక హోదా పది సంవత్సరాలు కావాలని పట్టుబట్టి అధికారంలోకి వచ్చారని, నేడు అధికారంలో ఉన్నా పట్టించుకోవడంలేదని ఆక్షేపించారు. దీంతో ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలు అన్ని రంగాల లోనూ పూర్తిగా వెనుకబడిపోయాయని, ప్రత్యేకించి ఈ ప్రాంతాల వెనుకబాటు తనం దీర్ఘకాలిక రుగ్మతగా మారిందని ఆవేదన వెలిబుచ్చారు. విభజన అనంతరం ఏపీ ఆర్థిక పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని, ప్రత్యేక హోదా ద్వారా కేంద్రం ఇచ్చే పన్నుల రాయితీలు, తగ్గింపులు మాత్రమే మన రాష్ట్రంలో పెట్టుబడి పెట్టే స్వదేశీ, విదేశీ పెట్టుబడుదారులను ఆకర్షించేందుకు ఉపయోగ పడతాయన్నారు. ప్రత్యేక హోదా కింద చేపట్టే 90 శాతం ప్రాజెక్టులతో ప్రత్యేక రోడ్లు, విద్యుత్ సదు పాయాలు, మౌలిక వసతుల అభివృద్ధి సాధ్యమవుతుందని, వాటితో పరిశ్రమలు, సేవలు, ఉపాధి అవకాశాలు పెరుగు తాయని పేర్కొన్నారు. ప్రత్యేక హోదా హక్కు కోసం రాష్ట్రంలో ఏ ఒక్క పార్టీ కూడా కేంద్రంతో గట్టిగా వాదించడం లేదని, ప్రైవేటు పెట్టుబడులు ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయవచ్చునని వీరు భావిస్తు న్నారన్నారు. కానీ అలా వచ్చే పెట్టుబడులు కొంతమందికి మాత్రమే ప్రయో జనం చేకూరుస్తాయని రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదని పేర్కొన్నారు. ప్రత్యేక హోదాతో సాధించే సంతులిత, సమ్మిళిత వృద్ధి ప్రైవేట్ పెట్టు బడి దారులతో సాధ్యం కాదని స్పష్టం చేశారు. పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి తిరుపతి సభలో ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని చెప్పడం ద్వారా తమ పార్టీ లక్ష్యాన్ని వెల్లడించారని మూల వెంకటరావు స్పష్టం చేశారు కావున రాష్ట్ర ప్రజలు అందరూ ఈసారి తప్పకుండా కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.

త్వరలోనే ప్రభుత్వ పరంగా పెన్షన్లు అందే విధంగా చర్యలు

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ 91, 92 వార్డులలో జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు గారి ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ సొంత నిధులతో ప్రతినెలా ఇస్తున్న పెన్షన్లను ఆయన స్వయంగా బాధితులకు 92 వ వార్డులో 9 మందికి 21 వేల 500 రూపాయలు 91 వ వార్డులో ఏడుగురికి 21 వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే ప్రభుత్వ పరంగా పెన్షన్లు అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ విషయం కలెక్టర్ గారితో కూడా మాట్లాడడం జరిగిందని బాధితులకు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సోము నాయుడు, 91వ అధ్యక్షులు గుని శెట్టి శ్రీనివాసరావు 92 వ వార్డు అధ్యక్షులు గొర్లే అప్పలస్వామి నాయుడు, గొంతెన నాగరాజు, అభిరామ్, సురేష్, లోకేష్ రెడ్డి, బాలు గొంతిన జగదీష్, నానాజీ, ఇల్లపు సత్యనారాయణ, దేరెడ్ల సత్యనారాయణ రెడ్డి, చుక్క పైడిరాజు రెడ్డి, అభిరామ్, పసుపురెడ్డి రమణ, తంబి రెడ్డి, తాతారావు, చుక్క వెంకట రమణ, చుక్క స్వామి రెడ్డి వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పిదప కుమారి కళ్యాణ మండపంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త శ్రీ ఆడారి ఆనంద్ కుమార్ గారి ఆదేశాల మేరకు జీవీఎంసీ కో ఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో 92వ వార్డు ముఖ్య నాయకులు, బూతు లెవెల్ కమిటీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బెహరా మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైయస్సార్సీపి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకువెళ్లి వివరించాలని సూచించారు.

పరీక్షా కేంద్రంను సందర్శించిన ఐటిడిఏ పిఓ గనోరే

విశాలాంధ్ర - రంపచోడవరం : ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులతో పాస్ అవ్వాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే పేర్కొన్నారు, శుక్రవారం స్థానిక గురుకుల పాఠశాల లో ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని , ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని, ప్రభుత్వ హైస్కూల్లో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని ప్రాజెక్ట్ అధికారి పరిశీలించడం జరిగింది, ఈ సందర్భంగా సూరజ్ గానోరే మాట్లాడుతూ ఏజెన్సీలోని ఈరోజు నుండి జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలలో త్రాగునీరు, విద్యార్థులు పరీక్షలు రాయుటకు వెలుతురు ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు, ఒక్కొక్క ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రంలో ఎన్ని రూములు ఏర్పాటు చేసింది, ఎంతమంది విద్యార్థులు పరీక్షలు రాయుచున్నది అదేవిధంగా ఎంతమంది సిబ్బందిని ఈ డ్యూటీకి నియమించింది ఆయన ఆరా తీశారు, ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థులు ఎప్పట కప్పుడు ప్రతిరోజు చదివి పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో పాసైన యెడల రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులకు ఆయన తెలియజేయడం జరిగింది, ఇంటర్మీడియట్ పరీక్ష రాసే విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని ఆయన అన్నారు,

ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తిని కాపాడిన జీవీఎంసీ లైఫ్ గార్డులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : మహావిశాఖ నగర పాలక సంస్థ జోన్ -4 , నోవాటల్ సమీపంలో శుక్రవారం సముద్రంలో దిగి ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తిని జీవీఎంసీ లైఫ్ గార్డులు రక్షించి ప్రాణాలు కాపాడడం జరిగిందని జీవీఎంసీ కమిషనర్ సీఎం.సాయికాంత్ వర్మ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. విశాఖపట్నం రాయవరం కు చెందిన 32 సంవత్సరాలు గల బాదంపల్లి శ్రీనివాస్ అనే వ్యక్తి అప్పుల బాధలు తాళలేక మద్యం తాగి నోవోటల్ ఎదురుగా సముద్రంలో దిగి శుక్రవారం ఉదయం 11 గంటలకు ఆత్మహత్యకు యత్నించడం జరిగిందని, బీచ్ నందు నిరంతరం నిఘాలో ఉన్న జీవీఎంసీ లైఫ్ గార్డులు టీ.పోలిరాజు, టీ . కళ్యాణ్, కేపీసీ. వాసు లు సముద్రంలోకి వెళ్లి ఆ వ్యక్తిని రక్షించి ప్రాణాలను కాపాడడం జరిగిందని, అనంతరం ఆ వ్యక్తిని మందలించి సంబంధిత పోలీస్ స్టేషన్ కు అప్పగించడం జరిగిందని కమిషనర్ తెలిపారు.విశాఖ నగర సుందర సముద్ర తీరంలో విహరించేందుకు విహారయాత్రికులు, తీర్థ యాత్రికులు నిత్యం విశాఖ నగరానికి విచ్చేయడం జరుగుచున్నందున, ఆటవిడుపుగా , ప్రమాదవశాత్తుగా సముద్రంలో కి వెళ్ళి ప్రాణాలు కోల్పోతున్న వారిని రక్షించేందుకు జీవీఎంసీ 42 మంది లైఫ్ గార్డులను ఇప్పటికే నియమించడం జరిగిందని, వారు నిరంతరం యారాడ ,అప్పికొండ, కోస్టల్ బ్యాటరీ నుండి భీమిలి బీచ్ల వరకు నిఘాలో ఉంటూ సముద్రంలో చిక్కుకున్న వారి ప్రాణాలను కాపాడడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. విశాఖ నగర బీచ్ లలో విహరిస్తున్న వారు బీచ్ అందాలను చూస్తూ ఆహ్లాదంతో ఆనందంగా గడపాలని, సముద్రంలో దిగి ప్రమాదాలకు గురి కావద్దని, ఆత్మహత్యలకు పాల్పడకూడదని కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం దేవస్థానం వారి ఆధ్వర్యంలో హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో వెలసి యున్నశ్రీ సుందర సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానం శ్రీరామగిరి గ్రామం నందు 03-03-2024 ఆదివారం శ్రీ స్వామివారి కల్యాణము నిర్వహించెదరని ప్రధాన అర్చకులు దేవస్థాన కమిటీ ఓ ప్రకటనలో తెలిపారు భక్తులందరూ పాల్గొని శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామివారి కృపాకటాక్షములకు పాత్రులు కావలసిందిగా కోరారు.

యాక్ట్ ఫైబర్ నెట్ యాప్ ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖ సిటీ : బ్రాడ్ బ్యాండ్, డిజిటల్ సేవల రంగంలో యాక్ట్ ఫైబర్నెట్ ప్రముఖ కంపెనీ, పరిశ్రమలో కస్టమర్ అనుభవాన్ని పునర్నిర్వచించే వినూత్న కార్యాచరణల తో పునఃరూపకల్పన చేయబడిన మొబైల్ యాప్ ను ఆవిష్కరించింది. మారుతున్న సాంకేతికత దాని వినియోగదారుల సంఖ్య విస్తరణకు ప్రతిస్పందనగా బ్రాడ్బ్యాండ్ కంపెనీ తన మొబైల్ యాప్ పూర్తిగా రీడిజైన్ చేసిందని యాక్ట్ చీఫ్ మార్కెటింగ్ కస్టమర్ ఎక్స్పీరియన్స్ ఆఫీసర్ రవి కార్తీక్ అన్నారు. ఇటీవల విడుదల చేసిన మొబైల్ యాప్ రూపకల్పన చేసి అందుబాటులోకి తీసుకువచ్చేందుకు సమగ్ర పరిశోధన వినియోగదారు అభిప్రాయలను తీసుకోవడం జరిగిందన్నారు. యాక్ట్ సూపర్ యాప్ తో కొత్త డిజైన్ అనుభూతిని వినియోగదారులు పొందుతారన్నారన్నారు. మీ ఖాతాలను ట్రాక్ చేయడం, బిల్లులు చెల్లించడం, టిక్కెట్లను సమర్పించడం, కస్టమర్ సపోర్ట్ సంభాషణల్లో పాల్గొనడం, రిమైండర్లను సెట్ చేయడం ప్లాన్లను అప్గ్రేడ్ చేయడం వంటి ఇతర ఫంక్షన్లను సులభతరం చేస్తుందన్నారు.

మారేడుమిల్లిలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ

విశాలాంధ్ర - మారేడుమిల్లి : మండల కేంద్రం లో టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు భీశెట్టి అప్పాజీ, వాలంటీర్ సూర బోయి న సాయికృష్ణ ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ లో భాగంగా ఇంటింటికి తిరిగి తెలుగు దేశం పార్టీ, జనసేన కలిసి నిర్యుద్యోగులకు ఉపాధి అవకాశాలు, రైతు లకు మహిళ కు ఉచిత బస్ పాస్ సౌకర్యం మూడు గ్యాస్ సిలెండర్లు, అనేక పథకాలగురించి వివరిస్తూ పార్టీలకు అతీతం గా ప్రతి ఇంటికి ఒక్కరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పార్టీ మేను పేస్ట్ వివరించారు. ఈ కార్యక్రమం లో తెలుగు యువత ఉపాధ్యక్షుడు కాశీగానవంశీ కృష్ణ, మండలతెలుగు యువత అధ్యక్షుడు మండా కుమార్, రత్నజీ తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ ప్రజాపోరు యాత్ర

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతా రామరాజు జిల్లా మండలంలోని ముత్యాలమ్మ గండి గ్రామంలో శు క్రవారం వికసిత్ ప్రజాపోరుయాత్ర బిజెపి ఓబీసీ మోర్చా కార్యదర్శిఐ వి వి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతి ఇంటికి పేదల గురించి చేసిన ఉజ్వల యువజన పథకం విశ్వకర్మయోజన పథకం ఇంటింటికి మరుగుదొడ్లు సోలార్ లైట్స్ గురించి తెలియజేశారు ప్రతి ఒకరు పథకాలను ఉపయోగించుకుని భవిష్యత్తులో ఆదర్శంగా ఉంటూ సమాజంలో నైతిక విలువలు సాంప్రదాయాలు కాపాడుకోవాలని పదిమందికి దారి చూపేలా ప్రధానమంత్రి ఆకాంక్షిస్తున్నారని, విశ్వకర్మ యోజన పథకం కొండరెడ్ల ఎదురు అల్లికలు బుట్టలు, తట్టలు అల్లికలు చేసేవారు తమకు దగ్గరలో ఉన్న మీసేవ కేంద్రానికి వెళ్లి ఆన్లైన్ ద్వారా చేసుకుని మన కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలనుస ద్వినియోగం చేసుకోవాలని ఆయన ఒక ప్రత్యేక ప్రకటనలో తెలియజేశారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన వైద్యం

విశాలాంధ్ర - చీడికాడ : జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన వైద్యం అందించడం సాధ్యమవుతుందని ఎంపీపీ కూరచా జయమ్మ అన్నారు మండలం లోని ఖండివరం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం పట్ల తగు శ్రద్ధ తీసుకోవాలని కోరారు వైద్యులు బి శ్రీనివాస్ డి నరేష్ బి సంతోష్ లు సుమారు 375 మంది రోగులకు బిపి షుగర్ కీళ్లనొప్పులు కంటి వైద్యపరీక్షలు నిర్వహించి వాటికి అవసరమైన మందులను పంపిణీ చేశారు వ్యాధి తీవ్రతను బట్టి మాడుగుల చోడవరం అనకాపల్లి హాస్పిటల్ కు రోగులను తరలిస్తామన్నారు ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ కామేశ్వర రావు పంచాయతీ సెక్రెటరీ వీర్రాజు ఎంపీటీసీ గెంజి స్వాతి మోసూరు సన్నిబాబు షేక్ సూర్యనారాయణ పాల్గొన్నారు

వెదురు ఉత్పత్తులపై శిక్షణకు దరఖాస్తులు

విశాలాంధ్ర - రంపచోడవరం : ఏజెన్సీలోని గిరిజన యువతి యువకులు నుండి వెదురు ఆదారిత ఉత్పత్తుల ట్రైనింగ్ కొరకు అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గానోరే పేర్కొన్నారు, శుక్రవారం స్థానిక ప్రాజెక్ట్ అధికారి వారి క్యాంపు కార్యాలయంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ ఏజెన్సీలోని గిరిజనులు ఎవరైతే వెదురు తో తయారు కాబడిన వివిధ రకాల ఉత్పత్తులు అయిన ఫర్నిచర్, డెకరేషన్ వంటి వివిధ రకాల వస్తువులు తయారు మీద శిక్షణ రంప చోడవరం లో ఇవ్వడం జరుగుతుంది అని మక్కువ ఉన్న వారు ఏడు మండలాలకు సంబంధించిన వెలుగు మండలం మహిళా సమాఖ్య ఆఫీస్ లో వివరాలు నమోదు చేసుకోవాలని ఆయన తెలియజేసారు.ఈ శిక్షణ మొదటి విడత లో భాగంగా 30 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.దీని ద్వారా ఏజెన్సీ లో ఉన్న వెదురు ద్వారా గిరిజనులకి మంచి ఆదాయం లభిస్తుంది అని అదే విధంగా ఆసక్తి గల గిరిజన అభ్యర్థులు ఈ నెల 5 తారీఖు లోగా వివరాలు సమర్పించగలరని తెలిపారు.

ఆర్గానిక్ ఉత్పత్తులతో ఆరోగ్యానికి ఎంతో మేలు

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే

విశాలాంధ్ర - రంపచోడవరం : ఏజెన్సీలోని ప్రతి వ్యక్తి ఆర్గానిక్ ఆహార పదార్థాలు తింటే మంచి ఆరోగ్యకరముగా ఉంటారని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోర్ పేర్కొన్నారు, శు క్రవారం రంపచోడవరం మండలం పందిరి మామిడి కృషి విజ్ఞాన కేంద్రంలో ఏడు మండలాలకు సంబంధించిన మండల వ్యవసాయ శాఖ అధికారులతో హార్టికల్చర్ అధికారులతో, గ్రామ సచివాలయాలకు సంబంధించిన అగ్రికల్చరల్ అసిస్టెంట్లతో, హార్టికల్చర్ అసి స్టెంట్లతో తాడిచెట్ల ద్వారా నీరా, తాటి బెల్లం, పనస పండుల ద్వారా కర్ర పెండ్లం ద్వారా వివిధ రకాలైన ఆహార పదార్థాలు తయారీ సమావేశమునకు ప్రాజెక్ట్ అధికారి ముఖ్య అతిథిగా హాజ రైనారు, ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే మాట్లా డుతూ తాడి చెట్ల వలన మానవాళికి అనేక రకాలైన ఉపయోగాలు ఉన్నాయని ఆయన అన్నారు, ఇకనుండి తాడిచెట్టు నుండి వచ్చే నీరా ఒక లీటర్ 25 రూపాయలు చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుందని అదేవిధంగా తాడి చెట్లరైతులు కెవికెకు తీసుకువచ్చిన యెడల ప్రతిరోజు సుమారు 500 లీటర్లు కొనుగోలు చేయడం జరుగుతుందని అదేవిధంగా వివిధ గ్రామాలలోని తాడిచెట్టు నుండి వచ్చే నీరాను ఒక రూట్లో కొనుగోలు చేసే విధంగా ప్రణాళికలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్ర కోఆర్డినేటర్ లలిత కామేశ్వరి, కెవికె సీనియర్ సైంటిస్టులు కె. రాజేంద్రప్రసాద్, పి సి. వెంకయ్య, పిహెచ్ఓ కె.చిట్టిబాబు, ప్రాజెక్ట్ అగ్రికల్చరల్ అధికారి యల్. రాంబాబు, అగ్రికల్చరల్ అసిస్టెంట్ డైరెక్టర్ సిహె కెవి. చౌదరి, యం. సావిత్రి, ఏడు మండలాలకు సంబంధించిన వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ సచివాలయాలకు సంబంధించిన అగ్రికల్చరల్ అసిస్టెంట్లు, ఆర్టికల్చర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు, అనంతరం నీరా, తాటి బెల్లం తయారు చేసే ప్లాంట్ను మండల వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ సచివాలయాలకు సంబంధించిన ఆర్టికల్చర్ అసిస్టెంట్లు,అగ్రికల్చరల్ అసిస్టెంట్లు సందర్శించడం జరిగింది,

జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై అధికారులు స్పందించాలి

విశాలాంధ్ర - మారేడుమిల్లి : ఇచ్చిన హామీపై ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిల బెట్టుకోవాలని జర్నలిస్టులు అభిప్రాయ పడ్డారు. శుక్రవారం రంప చోడవరం చింతూరు డివిజన్ అక్రియేటెడ్ జర్నలిస్టుల సమావేశం మారేడుమిల్లిలో జరిగింది. వృత్తి రీత్యా ఎన్నో ఒడిదుడుకులకు లోనౌతూ ఇప్పటికీ సొంత ఇల్లు లేక నిరంతరం ప్రజా క్షేత్రంలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసి జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల ప్రక్రియకు శ్రీకారం చుట్టిందని ఆ దిశగా ప్రభుత్వం అందులో పెద్దలు చర్యలు తీసుకోవాలని మీడియా ప్రతి నిధులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏజన్సీ లో పనిచేసే జర్నలిస్టులకు 1/70 చట్టం అడ్డంకుగా ఉన్న కారణంగా అర్హులైన వారికి మైదాన ప్రాంతాల్లో స్థల సేకరణ చేసే విధంగా ఉన్నతాధికారులు చొరవ చూపాలన్నారు. ఎన్నో ఏండ్లు గా జర్నలిస్టుల కల సాకారం కలగానే మిగులుపోతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ఎన్నికల హామీగా మిగులు పోకుండా అహర్నిశలు వృత్తినే నమ్ముకున్న జర్నలిస్టుల కుటుంబ సంక్షేమానికి దోహదపడే ఇళ్ళ స్థలాల ప్రక్రియ ను చిత్తశుద్ధితో ముందుకు సాగేలా చొరవ చూపాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం చింతూరు డివిజన్లలో సుమారు 25 మంది జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఇస్లామీయ ధార్మిక సభను జయప్రదం చేయండి

మజీద్ కమిటీ అధ్యక్షుడు మీరా

విశాలాంధ్ర - చింతపల్లి (అల్లూరి సీతారామరాజు జిల్లా : చింతపల్లి మసీదులో నేడు (02-03-2024) నిర్వహించనున్న ధార్మిక సభను జయప్రదం చేయాలని చింతపల్లి మసీద్ కమిటీ అధ్యక్షుడు షేక్ మీరా అన్నారు. శుక్రవారం మజీద్ కమిటీ సభ్యులతో కలిసి ఆయన మాట్లాడుతూ ముస్లిం లందరూ సామూహికంగా నిర్వహించుకునే ధార్మిక సభను శనివారం చింతపల్లి మసీదు ఆవరణ లో ఘనంగా నిర్వహించేందుకు కమిటీ నిర్ణయం తీసుకుందన్నారు. తలనుగుణంగా కార్యక్రమ రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ఈ ధార్మిక సభకు జమాతే ఇస్లాం రాష్ట్ర అధ్యక్షుడు జనాబ్ మహమ్మద్ రఫిక్, అఫ్రోజ్, అల్లూరి జిల్లా అధ్యక్షుడు ఇబ్రహీం తదితరులు ముఖ్య వక్తలుగా హాజరుకానున్నారని, శనివారం మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు సుదీర్ఘంగా నిర్వహించబడు ఈ ధార్మిక సభకు ముస్లింలు కుటుంబ సమేతంగా విచ్చేసి ధార్మిక సభను జయప్రదం చేయాలని, ధార్మిక సభ అనంతరం ఆత్మీయ విందు ఏర్పాటు చేయడం జరిగిందని, వక్త లతో పాటు సభకు విచ్చేసిన ప్రతి ఒక్కరూ ఈ ఆత్మీయ విందును స్వీకరించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

పవన్ కళ్యాణ్ విమర్శించే స్థాయి వాసుపల్లికి లేదు

జనసేన ఉత్తరాంధ్ర కో కన్వీనర్ మహమ్మద్ సాదిక్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : అనర్హత వేటు గురైన వాసుపల్లి కి త్వరలో దక్షిణ నియోజకవర్గ ప్రజలు కూడా అనార్హుడుగా వచ్చే ఎన్నికల్లో ఓడిస్తారని, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మతి భ్రమించి మాట్లాడుతున్నారని, జనసేన ఉత్తరాంధ్ర కో-కన్వీనర్ మహమ్మద్ సాదిక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సాదిక్ మీడి యాతో మాట్లాడుతూ రౌడీలగురించి వైస్సార్సీపీ వాళ్ళు మాట్లాడడం దైయ్యలు వేదాలు వల్లిస్తున్నట్టు ఉందన్నారు. ఫ్యాక్షన్ రాజకీయాలను విశాఖ ప్రజలు ఎపుడో తిరస్కరించారని, విజయ అమ్మ ఓటమి మర్చిపోయారా అన్నారు. పవన్ కళ్యాణ్ ని విమర్శించే స్థాయి వాసుపల్లికి లేదన్నారు. 2014 లో పవన్ కళ్యాణ్ ఫోటో పెట్టుకొనే గెలిచిన వాసుపల్లి మర్చిపోయావా అన్నారు. 2009 పిఆర్ పి ఎన్నికలలో నీకు డిపాజిట్ కూడా రాలేయదని, ఈ సారి నీకు అదే గతి పడతుందన్నారు. మీ ఇంట్లో వాళ్ళుకూడా ఈ సారి నీకు ఓటు వేసెయ్ పరిస్థితి లేదన్నారు. ప్రజలు మీ మోసపు హామీలు బోగస్ ప్రచారాల పై విసుగు చెందారని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడానికి రౌడీ షీటర్లు తో తిరిగేది నువ్వు కాదా అన్నారు. ఎమ్మెల్యే గా సస్పెండ్ అయ్యి విశాఖ పరువుని తీసారని, చరిత్రలో ఎప్పుడు విశాఖ నుండి ఎవరి కి వేటు పడలేయదన్నారు. త్వరలో నీకు నియోజకవర్గం ప్రజలు కూడా అనార్హత వేటు వేసే రోజు దగ్గిర పడిందన్నారు. అనర్హత వేటు వార్త జీర్ణించుకోలేక మతి భ్రమించి పిచ్చి పిచ్చి గా మాట్లాడుతన్నారని ఆరోపించారు.

వంతలకు బ్రహ్మరథం పడుతున్న గిరిజన ప్రజలు

విశాలాంధ్ర - రంపచోడవరం : మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి రంపచోడవరం నియోజకవర్గం లోతట్టు గ్రామాలలో పర్యటిస్తున్న సమయంలో ఆమెకు గిరిజన ప్రజల నుండి విశేషణ స్పందన లభిస్తుంది.దీనిలో భాగంగానే మారుమూల గ్రామాల కు పోలీస్ శాఖ వెళ్లవద్దని నిబంధనలు విదిస్తున్న లెక్కచేయకుండా రాత్రి సమయాన్ని చూడకుండా కూడా ఆయా గ్రామాల్లో పర్యటించి గిరిజన ప్రజల సాధక బాదలను తెలుసుకుంటూ వారిలో మమేకమై పోతున్నారు.స్థానిక పాత్రికేయులతో మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగు సంవత్సరాల గడుస్తున్న లోతట్టు గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదని ఆయా గ్రామాలలో మౌలిక సదుపాయాలు కూడా కల్పించడం లేదని వైద్యం కోసం రంపచోడవరం ఆసుపత్రికి రావాలన్నా 108 వాహనం రావాలన్నా రహదారి లేక తీవ్ర అ వస్తలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉందని తినడానికి ఉచిత రేషన్ బియ్యం ఆయా గ్రామాలకు రాకపోవడంతో రేషన్ బియ్యం ఇచ్చే వాహనం ఎక్కడ వరకు వస్తుందో అక్కడ వరకు కాలినడకన వెళ్లి రేషన్ బియ్యం తీసుకునే పరిస్థితులు కొన్ని గిరిజన గ్రామాల్లో ఉన్నాయని ఇంటింటికి రేషన్ అన్న పథకం రహదారి అందు బాటులో ఉన్న గ్రామాలకేనా గ్రామాలకు వర్తించదా అని మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి ప్రశ్నిస్తున్నారు. గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే తప్పనిసరిగా రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకొని చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేస్తేనే గిరిజన ప్రాంతం అభివృద్ధి జరుగుతుందని నియోజకవర్గం లో తెలుగుదేశం విజయం తథ్యమని అధినేత చంద్రబాబు నాయుడుకి రంపచోడవరం నియోజకవర్గం లో గెలుపొంది ఒక బహుమతిగా ఇస్తామని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.ఆమె వెంట నియోజకవర్గ నాయకులు ఉన్నారు.

డయాబెటిక్ రోగులు రోజువారీ ఆహారంలో మార్పులు తప్పనిసరి

విశాలాంధ్ర - విశాఖ సిటీ : జన్యు సిద్ధత, ఆహారంలో మార్పులు వేగవంతమైన జీవనశైలి మార్పులు వంటి కారణాల వల్ల టైప్-2 మధుమేహం భారతదేశంలో ముఖ్యమైన ఆరోగ్య సమస్యగా మారుతోందని మధుమేహ రోగులు తమ రోజువారి ఆహారంలో తప్పనిసరిగా కొన్ని మార్పులు చేసుకోవాలని పలువురు ఆహార రంగ నిపుణులు వ్యాఖ్యానించారు . ది లాన్సెట్ డయాబెటిస్ అండ్ ఎండోక్రినాలజీ జర్నల్లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం, 2030 నాటికి భారతదేశంలో దాదాపు 98 మిలియన్ల మందికి టైప్-2 డయాబెటిస్ ఉండవచ్చునన్నారు. ఒక గుప్పెడు బాదంపప్పులను తీసుకోవడం వల్ల ప్రమాదకరంగా లేని టైప్-2 మధుమేహం ఉన్న వ్యక్తులకు స్వల్పకాలిక మరియు దీర్ఘకాలికంగా రక్తంలో చక్కెర నియంత్రణకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. బాదంపప్పు లో ఫైబర్, ఫోలేట్ , విటమిన్ ఈ వంటి విటమిన్లు, ఫైటోస్టెరాల్స్ ఫ్లేవనాయిడ్స్ వంటి ఫైటోకెమికల్స్, మెగ్నీషియం, పొటాషియం కాల్షియం వంటి ఖనిజాలు, అలాగే అసంతృప్త కొవ్వు ఆమ్లాలు ఉంటాయని గుండె జబ్బులు కూడా తగ్గుతాయన్నారు.

బాలికపై అత్యాచారం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - అరకులోయ : మండలంలోని చోంపి గ్రామంలో 9 సంవత్సరాల బాలికపై అత్యాచారం చేసిన ఆ గ్రామానికి చెందిన గెమ్మెలి చరణ్ ను కఠినంగా శిక్షించాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు వి విజయ ఒక్క ప్రకటనలో డిమాండ్ చేశారు. బాలికపై అత్యాచారం సంఘటనపై ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు వి విజయ చొంపి గ్రామంలో శుక్రవారం సందర్శించి బాధ్యత కుటుంబ సభ్యులకు పరామర్శించారు. చోంపి గ్రామ మహిళలకు, యువతతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం అరకులోయ మెయిన్ సెంటర్ నుంచి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ గా వెళ్లి బాలికపై అత్యాచారం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్వోకు వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్భయ చట్ట ప్రకారం బాధ్యతరాలకి నష్టపరిహారం చెల్లించి ఆ కుటుంబ బాలిక తండ్రికి ఉపాధి కల్పించాలన్నారు. నడవలేని స్థితిలో బాధితులైన వికలాంగుల బాలిక కు అన్ని విధాల సహకారాలను అందించి, కోలుకునే దాకా వైద్య సేవ, పౌష్టికాహారం పూర్తిగా ప్రభుత్వం బాధ్యత తీసు కోవాలని డిమాండ్ చేశారు. నిందితుడిని శిక్షించాలని చొంపీ గ్రామస్తులు యువత, మహిళలు కదిలి వచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యులు సన్యాసమ్మ, చొంపి సర్పంచ్ కె సుభద్ర ,ఎంపీటీసీ సోమల జానకి, గ్రామ మహిళా సంఘం కమిటీ సభ్యులు సిహెచ్ లక్ష్మి, బి సన్యాసమ్మ, పి సుశీల, సోమల.మొత్తి, సిహెచ్ బుల్లమ్మ, ఆ గ్రామ యువతులు పాల్గొన్నారు.

ఎంపి టిక్కెట్ ఇస్తే సత్తా చూపి గెలుస్తా!

వైసీపీ సీనియర్ నేత బొడ్డేటి కాశీవిశ్వనాథ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : తనకు అనకాపల్లి లోక్ సభ వైసీపీ టిక్కెట్ ఇస్తే సర్వశక్తులు ఒడ్డి గెలిచితీరుతానని వైసిపి సీనియర్ నేత బొడ్డేటి కాశీవిశ్వనాథ్ అన్నారు. తాను వైసిపికి ఒక క్రమశిక్షణ గల కార్యకర్తగా పని చేస్తూ పార్టీ అధినేత ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం పార్టీ పటిష్టానికి శక్తి వంచన లేకుండా పని చేస్తున్నానన్నారు. తన కృషిని, పనితీరును గుర్తించి తనకు అనకాపల్లి పార్లమెంట్ వైసిపి టిక్కెట్ ఇస్తే ఈ ఎంపి సీటును ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి బహుమతిగా ఇచ్చి తీరుతానన్నారు. సిద్ధం సభ నిర్వహించిన తరువాత పార్టీ క్యాడర్, కార్యకర్తలు, నాయకుల్లోను విజయం పట్ల దృఢమైన విశ్వాసం నెలకొందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దిగ్విజయంగా నెరవేర్చిన సీఎం జగన్మోహన్ రెడ్డి గారిని మళ్లీ సీఎం చెయ్యాలనే తలంపుతో రాష్ట్ర ప్రజలంతా వున్నారని ఆయన జోస్యం చెప్పారు. అనకాపల్లి ప్రాంతంలో అధికంగా వున్న గవర సామాజిక వర్గంలో తనకు మంచి పట్టు వుందన్నారు. వారందరితో వున్న ప్రేమా భిమానాలు, స్నేహానుబంధాలుతో తప్ప కుండా గెలుస్తానన్నారు. తాను గత 40 సంవత్సరాల నుంచి సివిల్ ఇంజినీర్ గా పనిచేస్తూ విశాఖలో స్థిరపడి న్యాయబద్ధంగా వ్యాపారం చేస్తూ పలువురికి ఉపాధి కల్పిస్తున్నా నన్నారు. గత 35సంవత్సరాలుగా రాజకీయాల్లో వుంటూ ప్రజా సేవ చేస్తున్నా నన్నారు. తన కృషిని, పని తీరును పార్టీ గుర్తించి తనకు అనకాపల్లి పార్లమెంట్ టిక్కెట్ కేటాయించాలని ఆయన కోరారు.